జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం, మే 11, 2024 పేజీలు : 9



## సజావుగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణ




రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్, యూత్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
ఎన్నికల ప్రచారం, పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నిలిపివేయాలి
పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలి
ఎన్నికల పోలింగ్ చర్యలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

# కార్పొరేటు గ్రద్దలకు బీజేపీ సద్ది

రాజన్న గుడికి బండి అడగలే, మోడీ ఇయ్యలే
బీజేపీ ఒక్క పథకం రాష్ట్రంలోకి రాలేదు
అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

రాజన్న సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆరెస్ అధినేత కెసిఆర్ చేపట్టిన బస్సు యాత్ర భాగంగా శుక్రవారం రోడ్ షో నిర్వహించి, నేతన్న చౌక్ వద్ద లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నూతన జిల్లాలను పునర్విభజన పేరిట తొలగించాలని చూస్తుందని, కొట్లాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఉండాలా లేక పోవాలా అని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో దేవుని పేరు ఉండాలని జిల్లాకు రాజన్న సిరిసిల్ల జిల్లా అని పెట్టినట్లు స్పష్టం చేశారు. రాజన్న ఆలయానికి కేంద్రాన్ని ఇక్కడి ఎంపీ ఏం అడగలేదని, మొన్న వచ్చిన ప్రధాని మోడీ ఏం ఇవ్వలేదని మండిపడ్డారు. చేనేత కార్మికులు అంటే బీజేపీకి లెక్క లేదని, చేనేత మీద జిఎస్టి విధించిన ఏకైక ప్రధాని మోడీ అని, బిజెపి ప్రభుత్వ ఒక్క సంక్షేమ పథకం కూడా రాష్ట్రంలో ఒక్క ఇంటికి రాలేదని విమర్శించారు. బిజెపి అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ గ్రద్దలకు లక్షల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అర చేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టీతే ఆడవాళ్ళు తన్నుకుంటున్నారని, ఆటో కార్మికులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకనాడు కాంగ్రెస్ పార్టీ అవమణించితే కరీంనగర్ గడ్డ తనకు సద్ది కట్టి భారీ మెజారిటీతో గెలిపించిందని గుర్తు చేశారు. రైతు బంధు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్, కళ్ళాల్లో ధాన్యం కూడా కొనడం లేదని మండిపడ్డారు. పద్మశాలి

మిగతా 2లో..



## నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

- చివరి రోజు ప్రచారంలో ప్రధాన పార్టీల జోరు
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు
- ఈనెల 13న లోక్ సభ ఎన్నికల పోలింగ్
- జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) : లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలో లోక్ సభ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. శనివారంతో లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వం ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వీలైనంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్లేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు తిరగని ప్రాంతాలను ఒకసారి రీ షెడ్యూల్ చేసుకుంటున్నారు. కాగా మార్చి 16వ తేదీన పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. రాష్ట్రంలో ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చారు. ఇక నామినేషన్ల దాఖలుకు 25వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరుగుతుంది. జూన్ 4వ తేదీన ఫలితాలను వెల్లడించనున్నారు. ఇక లోక్ సభ పోలింగ్ సందర్భంగా నేటితో ప్రచారానికి తెరపడనుంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకే

మిగతా 2లో..



### బిజెపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను
## ప్రజలు నమ్మే పరిస్థితి లేరు

రాముడి పేరుతో బండి సంజయ్ రాజకీయం
బీఆరెస్ కు ఒక్క ఎంపీ సీటు వచ్చే అవకాశం లేదు
ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కృషి
వెలిచాల రాజేందర్ ను ఎంపీగా గెలిపించాలి
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 10, (ప్రజాజ్యోతి): బిజెపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదనీ,రాముడి పేరుతో బండి సంజయ్ రాజకీయం చేస్తున్నాడని, రాముడు అందరికీ దేవుడేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మిగతా 2లో..

## పాపం పసికందు

హుజూరాబాద్ బస్టాండ్ లో అమానవీయ ఘటన



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : అభం శుభం తెలీయని పసికందు మృతదేహం శుక్రవారం హుజూరాబాద్ బస్టాండ్ ఆవరణలో వెలుగుచూసిన అమానవీయ ఘటన పట్టణ ప్రజలను కలచివె సింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి...హుజూరాబాద్ బస్టాండ్ ఆవరణలోని మురికి కాలువలో అభం శుభం తెలియని అపుడే పుట్టిన ఆడ శిశువును

మిగతా 2లో..

## కార్పొరేటు గ్రద్దలకు బీజేపీ సద్ది

మొదటిపేజీ తరువాయి..

కార్మికులను అవమానించారని మాట్లాడితే తనపై 48 నిషేధం విధించారని మండిపడ్డారు. సిరిసిల్ల జిల్లా ఉండాలంటే కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీ రామారావు తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపం పసికందు

మొదటిపేజీ తరువాయి..

ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పడేయడంతో మృతి చెందింది. చీమలు పట్టి దుర్వాసన వెదజల్లడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. సమాజంలో చాలా మంది పిల్లలు లేక బాధపడుతున్నారని, ఓ ఆడపిల్ల పసికందును ఇలా మురికి కాలువలో పడేయటం చాలా బాధాకరమని అక్కడున్న జనం అవేదన వ్యక్తం చేశారు. కాగా ఎవరు లేని సమయంలో పసికందును వదిలివెళ్ళారని పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ప్రచారంలో పాల్గొనాల్సి ఉంటుంది. నిజానికి సాయంత్రం 5 గంటల వరకే ప్రచారాన్ని ముగించాల్సి ఉంటుంది. కానీ.. ఎండల తీవ్రత కారణంగా ప్రచార సమయాన్ని పొడిగించారు. అదే విధంగా రాజకీయ పార్టీల విన్నపం మేరకు పోలింగ్ సమయాన్ని కూడా కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంట వరకు ఓటు వేయవచ్చు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు వరకే ప్రచారం నిర్వహించుకోవాలి. ఇదిలా ప్రతి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం అభ్యర్థులకు సాధ్యపడలేదు. దీంతో పార్టీ ప్రతినిధులు, స్థానిక నేతలకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. నేరుగా ప్రచారంలో అభ్యర్థులు పాల్గొనకపోవడం వల్ల ఓటింగై పై ఏమైనా ప్రభావం చూపుతుందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక పోలింగ్ ను పెంచేందుకు మాత్రం ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ప్రచారానికి మరికొద్ది గంటలు మాత్రమే సమయం ఉండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఆ పార్టీల అభ్యర్థులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

### నాణ్యతకు నమ్మకానికి
## మారుపేరు శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు

**శక్తి డెయిరీ మోడల్ మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 10: నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా శక్తి డైరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని, వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావు చేతుల మీదుగా శుక్రవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ సమీపంలోని శక్తి డైరీ మోడల్ మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని సూచించారు. అందరికీ అందుబాటులో వుండే విధంగా పార్లర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని, డైరీ మిల్క్ పార్లర్ ను ప్రజలు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శక్తి డైరీ మార్కెటింగ్ మేనేజర్ మాట్లాడుతూ శక్తి డైరీ అన్ని రకాల పాలు , పెరుగు, నెయ్యి, పన్నీరు, దూద్ పేడ, లస్సీ బటర్ మిల్క్, బాదం మిల్క్, బాసుంది, కోవా ఉత్పత్తులు స్వచమైన,నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి డైరీ మార్కెటింగ్ మేనేజర్ రమేష్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్లు రత్నాకర్ , ఎగ్జిక్యూటివ్స్ కుమార్, సురేష్ , ప్రొపరేటర్ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేగుంట అశోక్ గౌడ్, మస్రత్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

# సజావుగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణ

రాజన్న సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ లు ఖీమ్యా నాయక్, పి.గౌతమి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు నేటితో ముగుస్తుందని, పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12,2024 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియజేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధమని, ఎటువంటి ఎన్నికల ప్రచారం సైలెన్స్ పీరియడ్ లో నిర్వహించడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలో జారీ చేసే ప్రకటనలకు తప్పనిసరిగా జిల్లా ఎంసిఎంసి కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు మద్యం పంపిణీ కాకుండా చూడాలని, నగదు మద్యం పంపిణీ పై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుతిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12, 2024 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్ , యూత్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని సూచించారు.మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదిక సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టర్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రి రిసెప్షన్ కేంద్రాలకు కట్టుదిట్టంగా చేరుకోవాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు పోలైన ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాల భద్రపర్చి సీజ్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించాలని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. పోలింగ్ దగ్గరవుతున్న నేపథ్యంలో 1950 టోల్ ఫ్రీ నెంబర్, సివిజల్ యాప్ ద్వారా అధికంగా ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందని వీటిని సమర్థవంతంగా సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన మేర బృందాలు సన్నద్దం చేయాలని అన్నారు.

# బిజెపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు

మొదటిపేజీ తరువాయ..

అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక, చిర్లవంచ (తెంటకుంట, చంద్రగిరి, గుర్రవాణి పాలెం),కొడుముంజ(శభాష్ పల్లి), చింతల్ తానా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు. ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రస్తుతం వాటన్నింటినీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దాం అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసిత ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని గుర్తు చేశారు. అత్తగారు ఊరు అని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ ముంపు గ్రామాల ప్రజలను మోసం చేశారు.. ఆనాడు ముంపు గ్రామాల ప్రజలు బాధలను పట్టించుకోని కెసిఆర్ నేడూ మా ముంపు గ్రామాల ప్రజల ఓట్లు అడుగుతున్నారన్నారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ మన ముంపు గ్రామాల ప్రజలు పోరాటంలో ఏనాడైనా పాల్గొన్నాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నమ్మన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,దేవుడి అందరికీ దేవుడేనాని, బిజెపి పార్టీ కే దేవుడు కాదని అన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ను పక్కన పెట్టినట్లాగా బిజేపీ నీ కూడా పక్కన పెట్టాలన్నారు. బిజేపీ పాలనల దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆన్యాయం చేశారన్నారన్నారు. మాజీ సీఎం కెసిఆర్ సిరిసిల్లకి వస్తున్నారని, అధికారంలో వున్నపుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కెసిఆర్ కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు వచ్చి బస్సుయాత్ర పేరుతో వస్తున్నారు..రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రమును అప్పుల రాష్టంగా బిఆర్ఎస్ మర్చిందని అయిన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నపడు క్రూడాయిల్ ధరలు 65 డాలర్లు ఉంటే పెట్రోల్, డీజిల్ ధరలు 60 రూపాయలకు ఇచ్చామని తెలిపారు. నేడూ క్రూడాయిల్ ధరలు 53 డాలర్లు తక్కువ ఉన్నా కని డీజిల్, పెట్రోల్ ధరలు 100 రూపాయలు దాటించారని, బిజేపీ వారు పేదలను మరింత పెద వారీగా చేశారని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.

# ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) : ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల దృష్ట్యా 04– నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 020– కోరుట్ల, 021– జగిత్యాల, 02– పెద్దపల్లి (ఎస్సీ) పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని 022 – ధర్మపురి సెగ్మెంట్ పరిధిలలో ప్రజాప్రాతీనిత్యం చట్టం 1951 సెక్షన్ 126 ప్రకారం 144 విధించబడుతుందని తెలిపారు. ఈ కాలంలో నగదు, బహుమతులు, మద్యం పంపిణీ వంటి ఆసాంఘీక కార్యకలాపాలు నిర్వహించ కూడదని, ఓటర్లను ప్రేరణకు గురిచేయకూడదని తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.





## టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ నాయకుల ప్రచారం**

మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే మహా వ్యక్తి నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని 21, 22వ వార్డులలో ఇంటింటా తిరుగుతూ భారీగా ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని 21, 22 వార్డులలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. 21, 22 వార్డులలో పట్టణ కుల సంఘం బుడిగే జంగాలు, మెట్ పల్లి ప్లంబర్ వర్కర్స్ సంఘం, ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘం ల దగ్గరికి వెళ్లి పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ వారిని వేడుకున్నారు. దివంగత నేత మాజీ మంత్రివర్యులు జువ్వడి రత్నాకర్ రావు నాలుగవ వర్ధంతి ని పురస్కరించుకొని వారికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 21, 22 వార్డులలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాన్లు, పూదరి నర్సాగౌడ్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, కొమిరెడ్డి లింగారెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జెట్టి లక్ష్మణ్, పుల్లూరి వెంకటేష్, మార్గం గంగాధర్, మర్రి సహదేవ్, పిప్పర రాజేష్, షేక్ మహమ్మద్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పోతు సత్యనారాయణ, పన్నాల మాధవరెడ్డి, జాకీర్, ఏలేష్, దేవులపల్లి, శంకర్,లతో పాటు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ను గెలిపించండి

**ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రచారం**



మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్లంబర్ సంఘం సభ్యులను కలిసి టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలందరూ ఆలోచించి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారిటీతోగెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జావిద్ ,అలీముద్దీన్, ఫయాజ్ ,ఇలియాస్ ,యాదగిరి,శ్రీనివాస్ ,మహేందర్,ముజాహిద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 4వ వర్ధంతి



మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జట్టిలింగం ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు నాలుగో వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రావు చేసిన సేవలను, చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల హ నుమాండ్ల యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, మర్రి సహదేవ్, పిప్పర రాజేష్, కొమిరెడ్డి లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్ లతోపాటు వార్డు ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు

**ఎన్నికలు నిర్వహించడానికి 2,247 మంది**
**జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో**
**జిల్లాలో పటిష్ట బందోబస్తు**
**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్**
**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల ప్రతినిధి / జగిత్యాల క్రైమ్, మే 10 (ప్రజా జ్యోతి) : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని, శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2,247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఇన్స్ పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్ / స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ కేంద్ర బలగాలు, ఛత్తీస్ ఘడ్ హోమ్ గార్డ్స్ 800 మంది, సీఐడీ పోలీస్ అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కూడా ఉపయోగిస్తామని అన్నారు.

**లోక్ సభ ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు**




జగిత్యాల జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 927 ఉండగా ఇందులో సాధారణ పోలింగ్ స్టేషన్లు 807, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120 ఉన్నాయని తెలిపారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళలు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు. కాగా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు రూ. 2,21,53,310 ఉందన్నారు. అదే విధంగా మద్యం లీటర్లలో 2,769 సుమారుగా వీటి అంచనా విలువ రూ. 14,43,015 ఉంటుందన్నారు. ఇతర పట్టుకున్న సామాగ్రి సుమారుగా రూ. 67,45,011 ఉంటుందన్నారు. ఇందులో బంగారం 1.506 కిలోలు, వీటి అంచనా విలువ సుమారుగా రూ. 90,00,000 అని, గంజాయి సుమారుగా 15.81 కిలోలు ఉండగా 1 అంచన విలువ రూ. 3,95,000 ఉందన్నారు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గంజాయి, గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ రూ. 3,97,36, 336 ఉంటుందని తెలిపారు.

**జిల్లాలో ఇప్పటి వరకు 612 మంది బైండోవర్**

గతంలో ఎలక్టోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను, అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని పోలీసులు తెలిపారు. రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. 246 ఎన్బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 6 వరకు నమోదు కావడం జరుగుతుందన్నారు. కాగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధముల డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సీఆర్ పీసీ అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న మొత్తం 45 ఆయుధములు డిపాజిట్ కాబడినవని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్హౌస్లు, హోటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి

**మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి) అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు,శుక్రవారం సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లి, గర్రెపల్లి భూపతిపూర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు...బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు...బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారన్నారు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు సింగిల్ విండో ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య,కన్వీనర్ దీకొండ భూమేష్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్,కనకం శంకర్, ఎంపీటీసీ విజయ – రమణారెడ్డి ,మాజీ సర్పంచ్ లు తిరుపతి,ఆసరి రాజయ్య,వీరగోని రమేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టి సంపత్, కవ్వంపల్లి



శ్రీనివాస్ ,మాజీ ఉప సర్పంచ్ లు పొలాడి రమా – తిరుపతి రావు, మధు ,నాయకులు వడ్కాపురం ఆంజనేయులు, కుందేళ్ల శ్రీనివాస్,పుల్లూరి రాజకొమురయ్య, శేఖర్, ఓదెలు, రజినీకాంత్,లింగంపెల్లి సరిత, నరేష్, సంపత్, మురళి, రజిని, అంజి ,అనిల్,పోచంపల్లి స్వామి, పోచంపల్లి స్వామి, లింగమూర్తి, రాజు,కవ్వంపల్లి నరేష్ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడు

**టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు**
**హరి ఆశోక్ కుమార్.**

గిత్యాల ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : శతాబ్దాల క్రితమే విశ్వ మానవ తత్వాన్ని బోధించిన బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం టీ బీసీ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వరుని 891 జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా బసవ కూడలి లో బసవేశ్వరుని విగ్రహం కు పూలమాలలు వేసి హరి ఆశోక్ కుమార్ , బీసీ జేఏసి సంఘాల ప్రతినిధులు బసవ పురాణం లోని సూక్తులను స్మరించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సామాజిక,ఆధ్యాత్మిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను తేవడం తో పాటు సంకుచిత ధోరణులతో దిగజారిపోతున్న నాటి సమాజంలోఅందరూ సమానమనే భావన ను ప్రవచించిన మహనీయుడని కొనియాడారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించి, కుల వ్యవస్థను నిరసించిన బసవేశ్వరుని భోదనలు నాటి సమాజాన్ని ఓ కుదుపు కుదిపాయన్నారు.ప్రజలందరినీ కులమతాలకు అతీతంగా ఏకం చేశారన్నారు.బసవేశ్వరుని ఆశయాల సాధనకు టీ బీసీ జేఏసీ అది నుంచి కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్ర



మంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్,మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,విద్యార్థి జెఏసి ఉమ్మడి జిల్లా ఆద్యక్షుడు ధోనూరి భూమాచారి,నాయకులు వి.ప్రకాష్ రావు,పుప్పాల నర్సింగా రావు,తాడెపు రమణ,లైసెట్టి వెంకట్,పుప్పాల కిషోర్ కుమార్,వొడ్నాల జగన్, కొండెంగారి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతు పలికిన గ్రామ దేవతల పూజారులు

మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర గ్రామ దేవతల పూజారులు మద్దతును పలికారు. అనంతరం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామ దేవత పోతరాజులను ఎంతో గౌరవించిందని, అన్ని కులాలసాంప్రదాయాలను గౌరవించిందని, ఈరోజు గ్రామ దేవత పూజరులు వారి మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ గ్రామ దేవతల పూజారులకు టిఆర్ఎస్ పార్టీ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ద్యావతి వెంకట్, నారాయణ, పురుషోత్తం, మురళి, ముఖేష్, శ్రీధర్, శైలేందర్, రవీందర్, వెంకటస్వామి లతోపాటు గ్రామ దేవత పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆటో సంఘం సభ్యుల చేరిక



మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం టీఆర్ఎస్ పార్టీకి చెందిన 25 మంది ఆటో సంఘ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాకీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాజా పాషా, శ్రీను, సత్యం, శంకర్లతో పాటు మరో 25 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి

### మాజీ సర్పంచ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్



సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులు తిరుగుతూ వార్డు ప్రజలను కలుస్తూ కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. దివంగత కాకా వెంకటస్వామి మనుమడు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అమల్లోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందని ఈనెల మే 13న జరిగే ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జీవితంలో చేసే మంచి పనులే చివరి వరకు మనకు తోడుగా ఉంటాయి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సాటి ఉద్యోగి కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం 15 లక్షల 73 వేలు విరాళం**
**మానవత్వంను చాటిన ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసలు**
**సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేల విరాళం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే -10: జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని , ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుపత్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉద్యోగులంతా ఒకే కుటుంబానికి చెందిన వారమని, ఒక ఉద్యోగికి వచ్చిన సమస్య మిగతా ఉద్యోగులను కదిలిస్తుందని పెద్దపల్లి ఉద్యోగులు నిరూపించారని, మానవతా దృక్పథంతో సహ ఉద్యోగి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం ధారాళంగా విరాళాలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మనం సంపాదించిన ఆస్తి, డబ్బు, హోదా చివరికి మనతో ఉండవని, జీవితంలో చేసే మంచి పనులు మాత్రమే చివరి వరకు మనతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులు తమ కుటుంబంతో తగినంత సమయం గడపాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం లేదా యోగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిస్థితులలో ఉద్యోగులంతా తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులకు త్వరలో ఆర్థిక నిపుణుల ద్వారా నిధుల నిర్వహణ పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజగోపాల్ అనే ఉద్యోగికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు మనమంతా మన వంతు కృషి చేసీ వారికి అండగా నిలిచామని, భగవంతుడు ఆశీస్సులతో వారి కుమారుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటాడని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి మరో 10 మందికి సహాయం అందజేస్తాడని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ఆశీస్సులు, బలమైన కాంక్షతో రాజ్ గోపాల్ కుమారుడి ఆరోగ్యం బాగుపడాలని విరాళాలు అందించారని, మన కోరిక, ఆశీస్సులతో ఆ బాబు ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం అజెండాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బోంకూరి శంకర్ లు మాట్లాడుతూ, మన సహచర ఉద్యోగి కుమారుని ఆరోగ్యం దెబ్బతిందని, మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఉద్యోగులంతా ధారాళంగా ముందు కు వచ్చి విరాళాలు అందించారని అన్నారు. జిల్లాలోని టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యోగులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

**టీఎస్ యూటీఎఫ్ డిమాండ్**




జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) : హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టి, గత అక్టోబర్ లో బదిలీ అయి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్లు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ విషయంలో ఉపాధ్యాయులకు స్పష్టతనివ్వడంలో విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండి స్తున్నమన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శిలను కలిసి విద్యాశాఖ కమీషనర్ పై పిర్యాదు చేయాలని నిర్ణయించామన్నారు. బకాయి ఉన్న నాలుగు వాయిదాల డీఎలను విడుదల చేయాలని, ఈకుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, మోడల్ స్కూల్స్ ను విద్యాశాఖ పరిధిలోకి తీసుకుని 010 హెడ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేనాటికే పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను, పారిశుధ్య కార్మికులను నియమించాలని, ఉచిత విద్యుత్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, అన్ని నియోజకవర్గాల్లో ఒకే విధమైన పారితోషికం ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

### కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలో ఉంటేనే

# అభివృద్ధి సాధ్యమని విస్తృతంగా ప్రచారం

శంకరపట్నం,ప్రజా జ్యోతి: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండిసంజయ్ కుమార్ అత్యదిక మెజార్టీ గెలిపించాలని కొత్తగట్టు లో ఇంటింటాప్రచారం కొత్తగట్టులో 84 85 86 88 బూత్ అధ్యక్షులు కారెం ఆదిరెడ్డి రామగిరి సంపత్ పైడిపల్లి సదానందం నల్లా జైపాల్ రెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం బూత్ కీ 25 మంది చొప్పున మహిళల తో 4 బూత్ లలో ప్రచారం ఇంటింటికీ మహిళలను బొట్టు పెట్టు బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరారు ముఖ్య అతిథిగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మట్లాడుతూ మోది ప్రభుత్వం ప్రవేశ పెట్టాన సంక్షేమ పథకాలు గురుంచి మహిళలకు వివరించడం జరిగింది 13:5:2024 రోజునా జరిగె పార్ల మెంట్ ఎలక్షన్ లో అందరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ కర్య క్రమం లో బిజేపి శక్తి కేంద్ర ఇన్చార్జి సుధాగోని శ్రీనివాస్ గౌడ్ యూ ఇంద్రా సేన రెడ్డీ మాడ చొక్కా రెడ్ది మాడుగుల వెంకట్ రెడ్డి అంబల సురేష్ మోర్ సమ్మయ్య నూనె కొండల్ రెడ్డీ మాడ సాధకర్ రెడ్ది సాయి బొడ అనీల్ మునిగాంటి శ్రీనివాస్ వంగల నారాయణా రెడ్డీ తీగల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు





## గ్రామాలలో కాంగ్రెస్ కు కొత్త జోష్

**బిఆర్ఎస్ కు గుడ్ బాయ్ చెప్పినా మాజీ సర్పంచ్**

సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట అల్లిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం మోహన్ రెడ్డి ఆవుల వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి రాజ కొమురయ్య తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ కు గుడ్ బాయ్ చెప్పి శుక్రవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఎం.సీ.ఎం.సీ. అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –10:భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎ లాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపా రు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ ని ఎంపీగా గెలిపించండి

**బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు బొద్దుల గజేందర్**



జగిత్యాల రూరల్, మే 10 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణ పరిధిలోని తారక రామ్ నగర్ 47, 48 వార్డులలో శుక్రవారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దుల గజేందర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం భాగంగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ధర్మపురి అరవింద్ ను నిజామాబాద్ ఎంపీగా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా టౌన్ జాయింట్ కన్వీనర్ అక్కినపెల్లి వంశీ, బూత్ అధ్యక్షులు ఆనంద్ సింగ్, పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా గడ్డం పంపించింది గెలిపించండి

**మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్**



కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), మే 10: మండల కేంద్రంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్యారెంటీ కార్డులతో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మహబూబ్ రసూల్ నసీర్ పూరి పొద్దీన్ అబ్దుల్లా మోదీనా మోసిన్ హాని ఎమ్మే ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వాలు విద్య వైద్యం ప్రజలకు ఉచితంగా అందించడంలో వైఫల్యం

**వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలి. పెద్దపల్లి పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ నతనియల్**





సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి): అన్ని పార్టీలు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని పార్టీలు మార్చిన వారికే ఎంపీ టికెట్లు కేటాయిస్తున్నారని వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని ఇండిపెండెంట్ అభ్యర్థి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియల్ ఆరోపించారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు సుభాష్ నగర్ కాల్వ శ్రీరాంపూర్ రోడ్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ మతానియల్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం కొలనూరు గ్రామానికి చెందిన తాను స్థానికుడిగా విద్యావేత్తగా ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని బకెట్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నతానియల్ కోరారు. కాంగ్రెస్ బిజెపి బి ఆర్ఎస్ పార్టీలు గడిచిన కాలంలో పెద్దపల్లి పార్లమెంటును ఏమీ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. తాను పార్లమెంటు అభ్యర్థిగా గెలిచిన వెంటనే పెద్దపల్లి పార్లమెంటు కేంద్రంలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు అంతేకాకుండా మంచిర్యాలలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సింగరేణి విస్తరించి అక్కడి పరిశ్రమల ఏర్పాటుకు నిరంతర కృషి చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి పాఠశాలలుగా పెంపొందించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానన్నారు. విశ్వవిద్యాలయాలలో ఉన్న అనేక ఖాళీలను వెంటనే నియామకం చేసి భర్తీ చేస్తానన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు విద్య వైద్యం ప్రజలకు ఉచితంగా అందించడంలో వైఫల్యం చెందారని పేదలు కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకోలేక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న అధికారంలో ఉన్న పార్టీలు ఏమి చేయలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వారు ఇచ్చే విరాళాలకు ఆశపడి పబ్బం గడుపుకుంటున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని నతనియల్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి వనరులను ఉపయోగించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు కృషిచేసి ఉపాధి అవకాశాలు పెంపొందిస్తానన్నారు. 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలన, 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, బిజెపి పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చక అభివృద్ధి చేయలేక పబ్బం గడుపుతున్న పార్టీలకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో ఈనెల 13న జరిగే ఓట్లలో బకెట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. పట్టణంలోని వ్యాపారులతో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలను ఓట్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కర్రె మహేందర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, బందు సొసైటీ అధ్యక్షులు పల్లెల వీరస్వామి, జీడి రవికుమార్, జంగా రమణారెడ్డి, వేణు ప్రసాద్, జింక పందరి, డాక్టర్ లక్ష్మీనారాయణ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి రైతులు సొంతంగా ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటే ఉపాధి హామీ పథకం క్రింద చెరువు మట్టి అందజేస్తాం**






పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే – 10: జిల్లాలోని రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలని, దీనివల్ల చాలా లాభాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి ఆ మట్టిని పొలాల్లో వేసుకోవాలని, ఆ మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సారవంతమైన మట్టిని పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతమవుతాయని, చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. చెరువు మట్టి లోతు బట్టి అందులోని పోషకాలు ఆధారపడి ఉంటాయని, ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు పొలంలో మట్టిని నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని , చెరువు మట్టి వేయడం, పచ్చి రొట్ట పెంచడం, పశువుల పేడ ఉపయోగించడం వంటివి చేయడం వల్ల భూమి గుల్లబారి పోషకాలు పెరుగుతాయని ముఖ్యంగా నీటిపారుదల పెరగడమే కాకుండాఎరువుల అవసరమూ చాలా వరకు తగ్గుతుందని అన్నారు. చెరువు మట్టిని పొలాల్లో ఉపయోగించడం ద్వారా కరువు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు అందిస్తుందని, దిగుబడి కూడా ప్రతి పంటలోనూ ఎకరానికి 20 నుండి 30 శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో చెరువు మట్టి వేసుకోవాలనుకుంటే సొంత ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులోని మట్టి పూడిక తీసి ట్రాక్టర్లలో లోడ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ డబ్బా టైర్లు చోరి

జమ్మికుంట,మే10( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ డబ్బా రెండు టైర్లు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు..దీనిపై ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు గడ్డివానిపల్లి కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ తెలిపారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కూడా గ్రామపంచాయతీకి సంబంధించిన ఫ్యాన్, బోర్ మోటర్ ను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని, గ్రామపంచాయతీ పాలకవర్గం,అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం వహించిందని తెలిపారు.. పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ని కలిసి పిర్యాదు చేసామని నిందితులను తొందరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో గడ్డి శ్రీనివాస్, సల్పాల సాయిలు, చింతల ఐలయ్య, గొర్ల సునీల్ పాల్గొన్నారు



## ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

**బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయే**

ముత్తారం మే ,10 (ప్రజా జ్యోతి) మండలంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహి ◌ంచారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు బలహీనవర్గాలకు భరోసా నిచ్చేది కాంగ్రెస్ పార్టీ యే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు ₹400 రూపాయలకు పెంపు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుందనీ అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలుపుతూ ఓటర్లను గడ్డం వంశీ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్నారు ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





## దంత వైద్య శిబిరం విజయవంతం

ఇల్లంతకుంట మే 10 (ప్రజా జ్యోతి) నోటి ఆరోగ్యం, దంతాల సంరక్షణ కొరకు మండలం లోని గాలిపల్లి పల్లె దవాఖానాలో నిర్వహించిన దంతవైద్య వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఇదంతా వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి సలహాలు, సూచనలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్న రోజులకు జిల్లా దంతవైద్య నిపుణుల వద్దకు సిఫార్సు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 70 మంది గ్రామస్తులు పరీక్షలు చేసుకున్నారు .ఈ శిబిరాన్ని తమ గ్రామంలో నిర్వహించడం తమకు ఎంతగానో తోడ్పాటుగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .ఈ శిబిరానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు,అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు , ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీం జహ , డాక్టర్ సారా దంతవైద్య నిపుణులు, పల్లె దవాఖాన డాక్టర్ కట్ట రమేష్ , ఎన్ హెచ్ ఏ ఓ ఆంజనేయులు ,హెచ్ ఈ ఓ లింగం, హెచ్ ఎస్ శోభారాణి,ఏఎన్ఎం బీ.ఆర్. సులోచన, కవిత ,ఆశ కార్యకర్తలు లక్ష్మి, సరిత, భారతి, రాజమణి, అనిత, కార్యకర్తలు గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారం



వేములవాడ, మే 10, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి, గాంధీనగర్, జాతర గ్రౌండ్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగల శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, తోట రాజు, బొందిల మహేష్, అంబటి చందు, ముంజ ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

మెట్ పల్లి ప్రతినిధి మే 10 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో లోకసభ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ నెంబర్ 210 లో మోడల్ కోడ్ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మిగతా పోలింగ్ కేంద్రాలలో పారిశుద్ధ్య పనులు, పోలింగ్ కు సంబంధించిన మెటీరియల్ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, గజేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా**





రాజన్న సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని 03– కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా అన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ళ లోని పోలింగ్ కేంద్రాలను, సిరిసిల్ల జూనియర్ కాలేజీలో, వేములవాడ జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుకు మౌలిక సదుపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటర్లుకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ ఉండేవిధంగా టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుకు అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనపడే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ ఛైర్స్ అందు బాటులో ఉంచాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు గ్రామస్థాయి నుండి ఓటర్లుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద 24/7 పోలీసు/ సీఆర్పీఎఫ్ భద్రతా దళాల పటిష్ట నిఘా ఉండాలన్నారు. సి సి కెమెరాలను, విజటర్స్, సిబ్బంది విధుల రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గముల పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అబ్జర్వర్ కు క్లుప్తంగా వివరించారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఎం సి ఎం సి మీడియా సెంటర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి గౌతమి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డిఓలు రమేష్, రాజేశ్వర్, డిపిఆర్ఓ విశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**





రాజన్న సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): ఈ నెల 13 వ తేదీన జరుగు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని , ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల గ్రామంలోని ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగడానికి క్రింద తెలిపిన నిబంధనలు పాటించాలని తెలిపారు. శనివారం సాయంత్రం 06 గంటల నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున పోలింగ్ పోలింగ్ స్టేషన్ ల సమీపంలో ప్రజలు ఎవరు కూడా గుమికూడకూడదన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు అనవసరంగా పోలింగ్ స్టేషన్ ల వద్ద తిరుగుతూ కనిపిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో ఎవరు కూడా గుమి కూడకూడదు.పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తీసుకపోకూడదని, అభ్యర్థులు 200 మీటర్ల వరకు మాత్రమే వాహనాలు తీసుకపోవచ్చని వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాపూరిత, రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. శనివారం నుండి సైలెంట్ పీరియడ్ మొదలవుతుందని, కావున రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున పై నిబంధనలు ఉల్లగించిన వారిపై చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచారి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి సిబ్బంది ఉన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సిరిసిల్ల పట్టణంలో జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్**



సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు ధైర్యంగా ,స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో కొత్త చెరువు నుండి రాళ్లబావి, పెద్దబజార్ ,గాంధీ మీదుగా,పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన జరుగు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు.రేపటి సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవరు కూడా గుంపులు గుంపులుగా బయట తిరగవద్దని,రేపటి సాయంత్రం నుండి సైలెంట్ పీరియడ్ మొదలు అవుతుందని ఎవరు కూడా నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించకూడదని, అలా ఎవరైనా చేస్తే సమాచారం అందించాలని అన్నారు. ఎస్పీ వెంట ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, డిఎస్పీలు చద్రశేఖర్ రెడ్డి,నాగేంద్రాచరి, సిఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు ఉన్నాయి.





## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) : రైతులు పండించిన వరి ధాన్యంను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని గొల్లపల్లి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని రాపల్లి, ఇబ్రహీంనగర్ (శ్రీరాములపల్లి) లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన పంట తడిసిపోతుంది అని, ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ రికార్డులలో ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.



### సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న

## ఘనత కాంగ్రెస్ కె దక్కుతుంది

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మంథని మండలం అడవి సోమన పల్లి, నాగెపల్లి, స్వర్ణపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణకు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బాణయ్య, జిల్లా ప్రధాన కార్యద ర్శి కుదుదుల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, మాజీ డైరెక్టర్ కొండ మహేందర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సది, ఆర్ల నారాయణ, కటారి శారద బాపు, జనగామ సదువలి, మంథని శ్రీనివాస్, నాగుల రాజయ్య, చంద్రురాజమల్లు, దొరగొల్ల శ్రీని వాస్, మండపు మధు, కుంభం సమ్మిరెడ్డి, బెజ్జంకి మల్లయ్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్

## డిఆర్ఏ ఆక్ట్ ప్రకారం చేయించుకోవాలి

**డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫేర్ డాక్టర్ రవి నాయక్**

కరీంనగర్, మే 10, (ప్రజాజ్యోతి): హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫేర్ డాక్టర్ రవి నాయక్ కరీంనగర్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిమ్మాపూర్ ను సందర్శించారు. తదనతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫేర్ అధ్యక్షతన కార్యాలయములో ప్రోగ్రామ్ ఆఫీసర్లకు ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్నీ ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల యొక్క రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా డిఆర్ఏ ఆక్ట్ ప్రకారం చేయించుకోవాలని, అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ వసతులు ఏర్పాటుచేసుకొని, తప్పనిసరిగా ఆడిట్ చేయవలెనని సూచించారు. జిల్లాలోని అన్నీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ప్రోగ్రామ్ అధికారులు అందరూ సమీష్టిగా కృషి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో డిటిసిఓ డా. కెవి రవీందర్ రెడ్డి, డిఐఓ డా.సజీదా అతహరి, పిఓడిటిటి డా రాజ గోపాల్, డీప్యూటీ డియంహెచ్ఓ డా. జువెరియా, పీవో ఎంసీహెచ్ డా. సనా జవేరియా, డెమో సిహెచ్ రంగా రెడ్డి, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్, శిల్పా రెడ్డి, డిపిఓ శ్రీ. తులసి రవీందర్, పాల్గొన్నారని డా. సుజాత, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి తెలియజేశారు.



# సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏపీఎం

**వాల్గొండ వివోఏ పై జిల్లా అధికారులకు నివేదిక**
**రైతులకి సౌకర్యాలు కల్పించాలి**
**ధాన్యం కొనుగోలు లో వేగం పెంచాలి**
**ఏపీఎం దేవరాజ్**

మల్లాపూర్ మే 10, ప్రజాజ్యోతి: సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకి సౌకర్యాలు కల్పించి, ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ఏపిఎం దేవరాజ్ పలు గ్రామాల వివోఏ లాకి సూచించారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి,వాల్గొండ,ఓబులాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని సందర్శించారు. ఈ మేరకు ఏపీఎం మాట్లాడుతూ వాల్గొండ గ్రామంలోని సెంటర్లో విధులు నిర్వహిస్తున్న వివోఏ శ్రీనివాస్



రైతులతో నిర్లక్ష్యంగా వ్యవహరించారాని వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేయగా రైతులకి అందుబాటులో ఉండకుండా కొనుగోలు కేంద్రంలో తూకం ఆపి వేయడంపై నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. మండలంలో సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగిన కొనుగోలు ధాన్యం క్వింటాళ్లలో ముత్యంపేట 4220,రాఘవపేట 4988,వేంపల్లి 935,వెంకటరావు పేట్ 1157,కుస్తాపూర్ 5150,రత్నాపూర్ 2650,సిరిపూర్ 2726,మొగిలిపేట్ 3295,ఓబులాపూర్ 3220,వాల్గొండ 430,చిట్టాపూర్ 4100,గుండంపల్లి 1927,సాతారం 4213,గొర్రెపల్లి 1450 కొనుగోలు జరిగినట్లు తెలిపారు. కాగా మండలంలో మొత్తం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 39416 క్వింటాళ్లు కొనుగోలు జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి లక్ష్మి రాజం,కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

**బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీల మోసపూరిత మాటలు నమ్మొద్దు**
**దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పితుకద్దు**
**నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

జమ్మికుంట,మే10( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాలలో వెళ్లిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు.. ప్రచారంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, ఇల్లందకుంట,మాల్యాల,రాచపల్లి గ్రామాల్లో వొడితల ప్రణవ్ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారిని కోరారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో సెంటిమెంటు కి ప్రజలు ఓట్లు వేశారు.కానీ ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ అలాంటి తప్పు చేయకూ



దదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందాని ప్రతి ఒక్కరికి పథకాలు అందించే బాధ్యత నాపై ఉందాని అన్నారు...బిజెపి పార్టీ నాయకులు ఓట్ల కోసం దేవుళ్ళ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని, రెండు రోజుల క్రితమే రైతుబంధును అందరి ఖాతాలో వేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ



కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇచ్చేలా చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. దేవుడు ఫోటోలు పెట్టి అక్షింతలు పంపించుకుంటూ ఓట్లు అడిగే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.రామరాజ్యం, ఇందిరమ్మ రాజ్య స్థాపనకై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముత్తారం మండలంలో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

**సమస్యలపై ప్రజాగుంతకై మాట్లాడే వ్యక్తి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

ముత్తారం మే ,10 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు మండలంలో జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ముత్తారం టౌన్లో, ఓడేడు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల గడపగడప ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి ప్రచారం చేశారు పది సంవత్సరాలు పేదలకు అండగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అన్ని కులాలకు సంక్షేమ పథకాలు, అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించిన కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మొండి చేయి చూపించరు కనుక పేదలకు అండగా మాట్లాడే వ్యక్తి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారంలో గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి,బేధ సంపత్,చల్ల రాజేందర్,చల్ల సమ్మయ్య,రాగుల రవీందర్, రాగుల రాజేశం, ఓడేడు ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల రమేష్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, సాయి, నరేడ్ల రాజయ్య నరేడ్ల రాజయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఐ లో చేరిన ఇందిరానగర్

## శాలపల్లె తాజా మాజీ సర్పంచ్ భర్త

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ మండలంలోని ఇందిరానగర్ – శాల పల్లె గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోడిగూటి శారదా భర్త ప్రవీణ్ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సిపిఐ పార్టీలో చేరారు. హుజురాబాద్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆయనకు సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ భర్తగా గ్రామంలో ప్రజల కోసం అంబులెన్స్ ఏర్పాటు చేసి ,ఆడపిల్ల పుడితే 5వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడంతో పాటు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు . అలాగే మొట్టమొదటగా రాష్ట్రంలోనే దళిత బంధు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ వీరి ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద బహిరంగ సభ పెట్టి ప్రారంభించారు. తద్వారా ప్రతి ఇంటికి దళిత బంధు కార్యక్రమాన్ని అందేలా చొరవ తీసుకున్నారు . ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.... కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు మరింత సేవ చేసేందుకే సిపిఐ లో చేరానని పేర్కొన్నారు.





## బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి మొగులయ్య ఎన్నికల ప్రచారం

వేములవాడ, మే 10, (ప్రజాజ్యోతి):బీఎస్పీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి మొగులయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు అరుణ్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి మొగులయ్య, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని రాజన్న ఆలయం ముందున్న షాపు యజమానులను ఓటు అభ్యర్థించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన తనని గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి చెందుతుందని, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను, రాష్ట్ర కార్యదర్శులు దొడ్డే సమ్మయ్య, ఏనుగుందుల వెంకన్న, జిల్లా ఇంచార్జి లు మ్యాకల మునిందర్, చాకలి రమేష్, జిల్లా అధ్యక్షులు వర్ధవెల్లి స్వామి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్, జిల్లా కోశాధికారి అబ్దుల్ నబి, జిల్లా ఈసీ సభ్యులు కట్కూరి శంకర్, పొత్తురి మల్లేశం, వేములవాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వనపర్తి సతీష్, వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాదాసు మహేందర్, రుద్రంగి మండల ఇంచార్జి గుడిసె గంగరాజాం, రుద్రంగి మండల అధ్యక్షులు సుంచు అనిల్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అరుకల రమేష్,ముస్తాబాద్ మండల ఉపాధ్యక్షులు రఘుపతి, రుద్రంగి మండల ప్రధాన కార్యదర్శి ఏనుగుందుల సతీష్,రుద్రంగి మండల కోశాధికారి కాదాసు అనిల్, రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు తర్రే గణేష్, నాయకులు పోసు తిరుపతి, లింగాల రవీందర్, పత్రి నగేష్, లింగాల (కువైట్ )శంకర్, సుంచు హరీష్ తదితరులు పాల్గొన్నారు

## బావిలో పడి వ్యక్తి మృతి





ఎల్లారెడ్డిపేట, మే 10 ప్రజాజ్యోతి: ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గడ్డి రమేష్ (42) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. మృతుడి భార్య గడ్డి స్వప్న పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు మేరకు తన భర్త గడ్డి రమేష్ బుధవారం రోజున సాయంత్రం 6:30 గంటల ప్రాంతములో బయటకు వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి సమయంలో మద్యం సేవించి ఇంటికి వెళ్లే దారిలో నడుచుకుంటూ వస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డుకు కొద్ది దూరంలో గల లింగం దేవయ్య వ్యవసాయ భూమిలో పడినాడు. ఇట్టి విషయం వారికి తెలియక ఫిర్యాదు కుటుంబ సభ్యులు మృతుడి కోసం వెతుకుతుండగా గురువారం రాత్రి 7గంటల ప్రాంతములో అట్టి బావిలో తన భర్త మృతిచెంది పైకి తేలగా బావిలో నుండి బయటకు తీసి చూసినామని తెలిపి, అట్టి మరణం పైన ఎలాంటి అనుమానం లేదని, ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడని దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆర్ఎంపీ వైద్యులు దేవుళ్లతో సమానం

**వారి దయవల్లే పల్లెలు ఆరోగ్యంగా ఉంటాయి**
**గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కార బాధ్యత నాదే**
**బండికి ముదిరాజులు అంటే..చిన్న చూపు..**
**బిజెపిలో ఉంటూనే ఈటల ఓటమికి ప్రయత్నించిన ఘనుడు**
**మాట తప్పని ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల**





కరీంనగర్, మే 10, (ప్రజాజ్యోతి): ఆర్ఎంపి వైద్యులు ధన్వంతరిలా దేవుళ్లతో సమానమని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. డాక్టర్ల దయవల్లే పల్లెలోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటున్నారని అన్నారు. నగరంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి పిఎంపీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా ఆటోకి సమస్య ఎదురుగానే మొదట గుర్తు వచ్చే దేవుడు ఆర్ఎంపి వైద్యుడు అని పేర్కొన్నారు. ఆర్ఎంపి వైద్యులకు రాజకీయ పరిజ్ఞానం చాలా ఎక్కువ ఉంటుందని, ఎవరు గెలిస్తే ఎంత అభివృద్ధి చేస్తారో తెలియజేసే సత్తా ఉన్న మీరు హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించేలా కృషి చేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆర్ఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసే వారిని, మంత్రి పొన్నంతో మాట్లాడి సీఎం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి తిరిగి సర్టిఫికెట్లు జారిపై దృష్టి కేంద్రీకరిస్తానని హామీ ఇచ్చారు. తన తండ్రి దివంగత జగపతిరావు మాదిరిగా తనకి కూడా భవిష్యత్ అభివృద్ధిపై మంచి ప్రణాళికలు ఉన్నాయని, ఒకసారి అవకాశం ఇచ్చి ఓటేసి గెలిపిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్ను కోహినూర్ల తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కోడూరి సత్యనారాయణ, ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బండికి ముదిరాజులు అంటే..చిన్న చూపు

బిజెపికి ముదిరాజులు అంటే చిన్న చూపు అని, అందుకే తమ కులానికి చెందిన, అదే పార్టీలో ఉన్న ఈటల రాజేందర్ ను ఓడించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన ఘనుడు బండి సంజయ్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమావేశం శుక్రవారం కరీంనగర్ లోని పద్మనాభ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో అనైతిక పనులు చేసిన బండి సంజయ్ ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతున్నారని, బిజెపితోపాటు బండి సంజయ్ కూడా ముదిరాజ్ వ్యతిరేకి అని విమర్శించారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ నయా పైసా పని చేయలేదని, అభివృద్ధి కల కార్యక్రమాలకు నిధులు తేడని, ప్రజలకు అందుబాటులో ఉండడని, కనీసం ఫోన్లు కూడా ఎత్తే పరిస్థితిలో ఉండడని విమర్శించారు. కరీంనగర్ నగరంలో డంపింగ్ యార్డ్ సమస్య వల్ల అనేకమంది ఇబ్బంది పడుతుంటే.. తీగల గుట్టపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు మళ్లీ ఓటేయమని ఏ మొహం పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి బండికి ఓటేస్తే మనకంటూ మనమే పరుచుకున్న వాళ్ళం అవుతామని, అందుకే ఆలోచించి హస్తం గుర్తుపై ఓటేసి తన ఎంపీగా గెలిపించాలని కోరారు. ముదిరాజ్ సోదరులకు ఏ కష్టం ఉన్న తన కష్టంగా భావించి, సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటానని, తన తండ్రి చివరి కోరికను తీసుకునే అవకాశం దక్కించాలని విజ్ఞప్తి చేశారు.

# హిందువులారా సత్తా కేసీఆర్ కు మళ్లీ రుచి చూపించాలి

**20 శాతం ఓట్లు కోసం 80 శాతం హిందువులను కించపరిచిన కేసీఆర్**
**కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ కుట్ర**
**నేనోడితే రాజకీయ సన్యాసం చేస్తా.. వినోద్ ఓడితే రాజకీయ సన్యాసం చేస్తావా**
**బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు బుద్ధి చెప్పండి**
**బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్**



సిరిసిల్ల, మే 10, (ప్రజాజ్యోతి): కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని, నన్ను ఓడించేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలన్న కేసీఆర్ కు హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా అని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ 20 శాతం ఓట్లు కోసం 80 శాతం హిందువులను కించపరుస్తావా అని కేసీఆర్ ను నిలదీశారు. హిందువుల సత్తా ఏందో కేసీఆర్ కు మళ్లీ రుచి చూపించాలని పిలుపునిచ్చారు. నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని, వినోద్ ఓడిపోతే బీఆర్ఎస్ ను మూసేసి రాజకీయ సన్యాసం చేస్తావా అని కేసీఆర్ కు సవాల్ విసిరారు. నా వెనుక 80 శాతం హిందువులున్నారని సూచించారు. కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ చేస్తున్న కుట్ర అన్నారు. ఓట్ల కోసం సర్జికల్ స్ట్రయిక్స్ చేసిన సైనికులనే అవమానిస్తావా అని మండిపడ్డారు. కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే లేరని దుయ్యబట్టారు. ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో 1400 మంది ప్రాణాలను బలిగొన్న రాక్షసుడు కేసీఆర్ అని, ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతిపరుడు కేసీఆరేనని తెలిపారు. రూ.లక్ష కోట్ల అవినీతి బయటపడుతుందనే భయంతో కాళేశ్వరంపై డీపీఆర్ ఇవ్వకుండా జాతీయహోదా పేరుతో కేంద్రాన్ని బదనాం చేయాలనుకునే మోసగాడని విమర్శించారు. ఎందుకూ పనికిరాకుండా పోయిన కాళేశ్వరం ప్రాజెక్టును చిన్న సమస్యగా చిత్రీకరిస్తున్న దగుల్బాజీ అన్నారు. తెలంగాణకు కేంద్రం రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులిచ్చిన చరిత్ర మోదీదే అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. చర్చకు సిద్ధమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఆధారాలు నిరూపిస్తామన్నారు. కేసీఆర్ తో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు కాంగ్రెస్ యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇవన్నీ ప్రశ్నిస్తుంటే, నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వందల కోట్లు ఖర్చు పెడుతున్నయన్నారు. ఓటుకు రూ.5 వేలు ఒకరు, రూ.2 వేల చొప్పున మరొకరు పంచుతున్నాయన్నారు. అయినా కరీంనగర్ ప్రజలంతా నావైపే ఉన్నారన్నారు. సిరిసిల్ల నేతన్నల చావులకు కారణం మీరు కాదా అని నిలదీశారు. బతుకమ్మ బకాయిలివ్వకుండా అరిగోస పెడుతున్నది మీరు కాదా అని అన్నారు. విద్యుత్ బిల్లుల్లో, యార్న్ పై సబ్సిడీ ఇవ్వకుండా సాంచాలు మూతపడేలా చేసింది మీరే కదా అని, రైతులు పంట నష్టపోతే పరిహారం కూడా ఇవ్వలేని మీరా మాట్లాడేడి అని అన్నారు. తెలంగాణకు కేంద్రం నుండి నిధులు తెచ్చే బాధ్యత తనదే అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని అన్నారు. కేటీఆర్ సభలో ప్రశ్నించిన హిందుత్వ వాదుల అరెస్ట్ ను ఖండిస్తున్నానని తెలిపారు.

# బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని భారీ మెజార్టీతో గెలిపించండి

**బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ అశ్విన్ గుప్తా**



మల్లాపూర్ మే10,ప్రజాజ్యోతి: లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ అశ్విన్ గుప్తా కోరారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి బిజెపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకి మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర లక్ష్మి, పుప్పాల మహేష్,చింత కుంట నర్సయ్య, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీగా వెలిచాల రాజేందర్ రావుని గెలిపించుకుందాం

**విద్యార్థి ,ప్రజ సంఘాల నాయకుల పిలుపు**

వేములవాడ, మే 13, (ప్రజాజ్యోతి): మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి కరీంనగర్ అభివృద్ధిని సాధించుకుందామని భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భానోత్ నరేష్ నాయక్ బహుజన సేన జిల్లా అద్యక్షులు జింక శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇక్కడ ఎంపీ గా ఉన్న బండి సంజయ్ అభివృద్ధికి పాటు పడలేదని, మరో అవకాశం ఎందుకు ఇవ్వాలని అన్నారు విద్య, వైద్య మౌలిక వసతుల సదుపాయాలలో ఎంపీ నిధులు నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని బండి సంజయ్ వేల కోట్లు తెచ్చానని జిల్లా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కల్పనే కరువు అయిందని అన్నారు. ప్రతి నిత్యం దేవుళ్ళను పేరు చెప్పుతూ మత పిచ్చిని గ్రామ యువకుల్లో నింపుతున్నారని, దేవుళ్ళను, భక్తినీ రాజకీయాలకు వాడుకుంతున్నాడని, కనిసం గుళ్ళకు కూడా ఒక్క రూపాయి పెట్టి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఇకనైనా బండి సంజయ్ మాటలని నమ్మి జిల్లా యువత మోసం పోవద్దనీ సూచించారు. మతాలు, కులాలు కాకుండా అభివృద్ధి వైపు ఆలోచనలు చేయాలని అన్నారు. 10 సంవత్సరాల లో ప్రభుత్వ రంగ సంస్థలు ఆదాని, అంబానికి అమ్ముకుంటూ దేశాన్ని ఆర్థికంగా దివాలా తీస్తున్నారన్నారు. మోదీ మాటలు నమ్మి మళ్ళీ అధికారం ఇస్తే దేశాన్ని కూడా ప్రయివేట్ వాళ్లకు అమ్మేస్తాడు అని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కై ముందుకు వస్తున్న విద్యావేత్త, నిస్వార్థ పరుడు, డబ్బు వ్యామోహం లేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన వెలిచలా రాజేందర్ ని గెలిపించుకోవాలిసిన అవసరం ఉందన్నారు. చదువుకున్న యువతి, యువకులు విద్యార్థులు ,మెదావుల పైన ఉందని అన్నారు. ఈ దేశాన్ని, దేశ రాజ్యాంగాన్ని కాపాడుకొనే బాధ్యత విద్యార్థి, యువతకు ఉందని, అందుకే మరోసారి మోసపోకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, అజయ్, సాగర్, వినయ్, బాబు, హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపు దాడి 17 లీటర్ల స్వాధీనం

**ఎస్సై అబ్దుల్ రహీం**




మల్యాల, మే 10 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం లంబాడిపెల్లి గ్రామానికి చెందిన బల్కం గంగా మహేష్(33) తండ్రి మల్లేశం బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారని నమ్మకమైన సమాచారంతో శుక్రవారం ఎస్సై అబ్దుల్ రహీం సిబ్బందితో తనిఖీ చేసి రాయల్ స్టాగ్ 17 లీటర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పగడ్బందీగా లోక్ సభ ఎన్నికల నిర్వహణ

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) : లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియజేయాలని, పోస్టల్ బ్యాలెట్లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీవిజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీలలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్, యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించా లని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓలు మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం తహశీల్దార్ సాదాబ్ ముఖీం, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



జగిత్యాల టౌన్, మే 10 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి సమావేశం జగిత్యాల పట్టణ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ నిజామాబాద్ అభ్యర్థి టీజీవరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వెన్న సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఆర్థిక సమాజం పెంచి మత విశ్వాసాలకు పట్ల మనుషుల మధ్య చిచ్చుపెట్టి వారి రోజువారి జీవితంలో సమస్యలను పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే అవకాశం లేకుండా మత విశ్వాసములో పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. జిల్లాలో అనేక సంఖ్యలో బీడీ కార్మికులు, గల్ఫ్ వలస కార్మికులు, చిన్న సన్నకారు రైతులు, రైతు కూలీలు ఉన్నారని వారి కోసం ఏం చేశారని, బీజేపీ అభ్యర్థి అరవింద్ జగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పాలని, బీడీ కార్మికులకు గ్రాజిట్యూట్ అనగా సర్వీస్ డబ్బులు లేకుండా చేసే విధంగా కార్మికులతో అపాయింట్మెంట్ ఇచ్చేటప్పుడు అగ్రిమెంట్ రాయించుకుంటున్నారని ఇది వీడి యజమాను చేస్తూ ఉంటే అరవిందు ఏం చేస్తున్నాడని అన్నారు. బీడీ యజమాన్యానికి అనుకూలమైన నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం చేసుకుంటూ ఉంటే అరవిందు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాడని బీడీ కార్మికులకు ఈఎస్ఐ ఎందుకు అమలైతలేదు చెప్పాలని నిలదీశారు. గల్ఫ్ వలస కార్మికుల కొరకు కేరళ తరహాలో ఎన్నారై శాఖను ఏర్పాటు చేయాలని గతంలో ఎన్ని సార్లు భారత కమ్యూనిస్టు పార్టీ అరవిందుకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీతామాత లేని రాముని ఈ దేశ ప్రజలు ఊహించలేరని అయోధ్యలో సీతామాత లేకుండా రాముని ప్రతిష్టించి హిందూ ధర్మాన్ని అవమానించిన అరవిందుకు మోడీకి హిందూ ధర్మాన్ని నిష్టతో పాటించే వాళ్లు ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను పరిశీలిస్తే అది అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉంటుందని మేనిఫెస్టో అమలు కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, కావున నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఈ జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీడీ కార్మికులను, గల్ఫ్ వలస కార్మిక కుటుంబాలను, శ్రమజీవులు, స్కీం వర్కర్లు అందరూ శ్రామిక వర్గం సమిష్టిగా జీవన్ రెడ్డి విజయం కృషి చేయాలని ఈ సందర్భంగా వెన్న సురేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పలువురు నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ పమేలా సత్పతి
ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్ల పరిశీలన

# పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ వద్ద పక్కగా ఏర్పాట్లు చేపట్టాలి



కరీంనగర్, మే 10, (ప్రజాజ్యోతి): ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్ పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచేందుకు అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం రాత్రి కరీంనగర్లోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పత్రాలు భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెయింట్ అల్ఫోన్స్ స్కూల్లోని ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నుంచి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని పేర్కొన్నారు. వాటిని భద్రపరిచేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. 24 గంటల పాటు స్ట్రాంగ్ రూమ్ వద్ద తగిన భద్రత ఉంటుందని చెప్పారు. అనంతరం కళాశాలలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్ని వసతులను సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.